ఎస్సైల బాధ్యత స్వీకరణ

బాలానగర్/రాజాపూర్/కృష్ణ, ఫిబ్రవరి 2 : బాలానగర్ నూతన ఎస్సైగా తిరుపాజీ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన సీసీఎస్, మహబూబ్‌నగర్ నుంచి బాలానగర్‌కు బదిలీపై వచ్చారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వారాంతపు సంతను పరిశీలించారు. ఈ సందర్భంగా సంత బజారులో రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే రాజాపూర్ మండల ఎస్సైగా రవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి మహబూబ్‌నగర్ వీఆర్‌గా బదిలీపై వెళ్లారు. మహబూబ్‌నగర్ వీఆర్‌గా ఉన్న రవి రాజాపూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. అదేవిధంగా కృష్ణ మండల నూతన ఎస్సైగా ఎస్ఎం నవీద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన విజయభాస్కర్ మహబూబ్‌నగర్ వీఆర్‌కి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఎస్ఎం నవీద్ మాట్లాడుతూ కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకాలపాలకు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామనితెలి పారు.

జడ్జిని కలిసిన ఎస్సై

నారాయణపేట, ఫిబ్రవరి 2 : పట్టణంలోని జిల్లా కోర్టులో శుక్రవారం నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెండింగ్ కేసులు,ఎన్ బీడబ్ల్యూ గురించి చర్చించారు.

రేపు ఇంటర్ గురుకుల ప్రవేశ పరీక్ష

పాలమూరు, ఫిబ్రవరి 2 : గురుకుల ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం (సీఓఈ) కళాశాలలో చేరేందుకు ఈనెల 4న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లారెన్స్‌రాణి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ రీజియన్‌లో 14పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 6,529మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకుఉ ంటుందన్నారు.

గడువు పొడిగింపు

పాలమూరు, ఫిబ్రవరి 2 : ప్రస్తుత విద్యా సంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తుల గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి పాండు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలనితెలి పారు.

ఎస్సైలకు సన్మానం

మూసాపేట, ఫిబ్రవరి 2 : మూసాపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన ఎస్సైగా సుజాత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎస్సైలను ఆయా గ్రామాలకు చెందిన నాయకులు శాలువాలతో సన్మానించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా మా క్లయింట్ అయిన శ్రీమతి కమ్ము యాదమ్మ భర్త కె. కృష్ణ, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం. **B. Block 16/1** బొరబండ, పెద్దమ్మగడ్డ, హైద్రాబాద్ గారి తరపున చేయు ప్రకటన ఏమనగా మహబూబ్‌నగర్ జిల్లా, నవాబుపేట మండలం, చౌదూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 153 విస్తీర్ణం 05-12 గు॥ సర్వీస్ ఇనాం భూమి కలదు. మా యొక్క క్లయింట్ తండ్రి గారైన శ్రీ కమ్ము పాపయ్య తండ్రి ఎంకయ్య గారికి 1/4 భాగం కలదు, ఇప్పటి వరకు **RDO Office** నుండి ఏలాంటి **ORC** మా క్లయింట్ తండ్రి గారి పైన తీసుకోలేదు, అట్టి విషయం **RDO** గారి దగ్గర పెండింగ్‌లో ఉన్నది, మరియు మా యొక్క క్లయింట్ భాగ పరిష్కారం గురించి వారి అన్నదమ్ములపైన సివిల్ కేసు **OS No. 244 of 2021, JCJ Mahabubnagar Sy.No. 154, 89** నంబర్లపై **Court** లో **pending** లో ఉన్నది, ఇట్టి విషయాన్ని దాచిపెట్టి మా క్లయింటు అన్నదమ్ములు పై చూపిన సర్వే నెంబర్లలో గల పొలాన్ని వేరే వ్యక్తులకు అగ్రిమెంట్ చేయడానికి ప్రయత్నిస్తూరు, కావున పై చూపిన సర్వే నెంబర్లపై పూర్తి హక్కులు వచ్చే వరకు ఏలాంటి క్రయవిక్రయాలు జరుపరాదు, ఒకవేళ జరిపినచో వారిపై చట్టపరిత్యా చర్యలు తీసుకొనబడును.

ఆస్తి షెడ్యూల్: గ్రా॥ చౌదూర్, మం॥ నవాబుపేట, జిల్లా మహబూబ్‌నగర్, సర్వే నెం. 153, విస్తీర్ణం 05-12 గుంటలు. **తూర్పు:** చక్రబ్ది కాశన్న భూమి, **పడమర:** కుమ్మరి రాములు భూమి, **దక్షిణం:** ఎర్రబి బాల్‌రాం భూమి, **ఉత్తరం:** నక్క నీలమ్మ భూమి.

N. SHYAMPRASAD TELUGU NARSIMULU
ADVOCATES, Plot No. 290, 2nd floor, Srinivas Colocy, MBNR
Cell: 8919858773, 9553473999

ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2 : ఎలక్ట్రానింగ్ ఓటింగ్ యంత్రాలను భద్రపర్చేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని రూ.2 కోట్ల వ్యయంతో నూతన గోదాంను కలెక్టర్ రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గోదాం కలెక్టరేట్ అవరణ పరిధిలో ఉండడం వల్ల తరచూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తనిఖీ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సందర్శనకు అనువుగా ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీ నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడుత తనిఖీ ప్రారంభమవుతున్న దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు ముందే లేఖ ద్వారా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, నటరాజ్, టీఎస్ఎంఐడీసీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

పెండింగ్ పనులు వేగవంతం చేయాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 2 : జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో పెండింగ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా దవాఖాన, మండలంలోని అప్పక్‌పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రారంభానికి తప్పనిసరిగా 220 పడకల జిల్లా దవాఖాన ఉండాలన్నారు. ఇందుకు గానూ పట్టణంలోని జిల్లా దవాఖాన పైఅంతస్తు భవనంలో మరో 60పడకలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్‌కు సూచించారు. 60పడకల ఏర్పాటుతో జిల్లా దవాఖానలో 120 పడకలు అవుతాయని, పాత బస్టాండ్ వద్ద ఉన్న 100 పడకల చిన్నపిల్లల దవాఖానను కలిపి మొత్తం 220పడకలు అవుతాయన్నారు. అనంతరం అప్పక్‌పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా దవాఖాన భవనాన్ని పరిశీలించారు. మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం తరగతుల నిర్వహణ కోసం రెండో అంతస్తులోని గదులను పరిశీలించారు. 4 ల్యాబ్‌ల ఏర్పాటుకు అవసర మైన నిర్మాణాల ను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆ దేశించారు. కార్యక్రమంలో ఈఈ జైపాల్‌రెడ్డి, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీహర్ష

బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- మన్యంకొండ ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2 : మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, అందుకు తగిన వి ధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిబ్రవరి 24న స్వామివారి గరుడ వాహన సేవ, రథోత్సవం, మార్చి 25న అలివేలు మంగతాయారు తిరుకల్యాణం, రథోత్సవం పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అర్టీసీ అధికారులు అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని, వైద్య ఆరోగ్య శాఖ కొండపై అలివేలు మంగతాయారు ఆలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయానికి ఐదు కిలోమీటర్ల దూరం వరకు మ ద్య నిషేధం అమలు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్ర త, ఫెస్టివల్, వాటర్, శానిటేషన్, ఫుడ్ కమిటీలను ఏర్పా టు చేసి అప్రమత్తంగా ఉండే లా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ప్రొహిబిషనరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్యంకొండ దేవస్థాన చైర్మన్ అలహరి మధుసూదన్, డీఎస్పీ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్లనుఅవి ష్కరిస్తున్నకలె క్టర్, ఎమ్మెల్యే

నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 2 : జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్టలో ఉన్న హజ్రత్ సయ్యద్ మర్తాన్ అలీషా రహమతుఅల్లా అలై దర్గా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. శనివారం సాయంత్రం మగ్రీబ్ నమాజ్ అనంతరం గంధోత్సవం షేక్ మొహిద్దీన్ ఇంటి నుంచి వన్ టౌన్, న్యూటౌన్ మీదుగా దర్గాకు తీసుకువెళ్లి చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈనెల 4వ తేదీన దీపారాధన, ఖవాలీ, 5న దర్గాలో ఖత్‌మే ఖురాన్ నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. దర్గా ఫీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్‌షా ఖాద్రీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

విద్యుత్ వైర్ తెగిపడినా పట్టించుకోరా?

మహ్మదాబాద్, ఫిబ్రవరి 2 : మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డు పక్కన చెట్టుకు ఆనుకొని మంటలు రేగి 11కేవీ విద్యుత్ వైరు తెగి కిందపడింది. వారం రోజులుగా వైర్లు చెట్లకు ఆనుకొని మంటలు వస్తుండగా, స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారమిచ్చారు. అయినా పట్టించుకోకుండా వదిలేయడంతో శుక్రవారం వైరు తెగి కిందపడింది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మాపూర్, వెంకట్‌రెడ్డిపల్లి, కొలిమికుచ్చ తండా గ్రామాల ప్రజలు ఇదే రహదారికి గుండా వెళ్తుంటారు. అధికారులు స్పందించి వెంటనే ప్రమాదకరంగా ఉన్న వైర్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈశ్రామ్‌తో భరోసా

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 2 : అసంఘటిత రంగ కార్మికులకు కేంద్రం అందిస్తున్న ఈశ్రామ్ బీమా గుర్తింపు కార్డుతో వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని జిల్లా లేబర్ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తూప్రాన్, క్రూజర్ వాహన డ్రైవర్లకు ఈశ్రామ్ బీమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్రామ్ కార్డు పొందిన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.3లక్షలు, అంగవైకల్యం చెందితే రూ.2లక్షలు సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

- డీఈవో అబ్దుల్‌గని

మరికల్, ఫిబ్రవరి 2 : బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట డీఈవో అబ్దుల్‌గని ఇటుక బట్టీల యజమానులను హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని మరికల్, కన్మనూర్ గ్రామాల్లో 12 ఇటుక బట్టీలను ఆయ న పరిశీలించారు. ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేసిన పాఠశాలను చూసి అభినందించారు. చిన్నారుల చదువుకు ఆటంకం కలుగకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. గాజులయ్యతండా, కన్మనూర్‌లోని ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు.

తొలిమెట్టును అమలు చేయాలి

నర్వ, ఫిబ్రవరి 2 : తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి, విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని డీఈవో అబ్దుల్ ఘని, ఏఎంవో విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తొలిమెట్టులో భాగంగా విద్యార్థులతో రాయించడం, చదివించడం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ఎస్ఈ బదిలీపై సర్వత్రా చర్చ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2 : అకస్మాత్తుగా మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తి బదిలీ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యుత్ శాఖలో చర్చనీయాశంగా మారింది. ఎన్ఎస్ఆర్ మూర్తికి ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖపై మంచి పట్టు ఉంది. గతంలో డీఈగా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవముంది. ఈ క్రమంలో నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో వ్యవసాయానికి అందిస్తున్న విద్యుత్ సర్వీసులకు సంబంధించి ప్రతినెలా రూ.30 వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. గత నెలలో మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డిస్కం డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించారు. రాతపూర్వకంగా కాకుండా ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తికి వ్యవసాయ సర్వీసుల నుంచి బిల్లులు వసూలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎస్ఈ అవసరమైన నోట్ తయారు చేసి వారి శాఖ పరిధిలో అందరూ విధిగా పాటించాలని ఆదేశించారు. ఈ విషయంపై ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం లేదు. దీంతో ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వ్యవసాయ సర్వీసులను వసూలు చేయాలని ఎలా ఆదేశాలిస్తారని డిస్కం డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని విధుల నుంచి తొలగించడంతోపాటు మహబూబ్‌నగర్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తిని హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యాలయానికి బదిలీ చేసినట్లు తెలిసింది. ఎస్ఈ బదిలీతో ఆశాఖ ఉద్యోగుల్లో సర్వత్రా చర్చ మొదలైంది.

మక్తల్‌కు తరలిన నాయకులు

నర్వ, ఫిబ్రవరి 2 : మండలంలోని భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న సన్నాహక సమావేశానికి తరలివెళ్తున్నట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో జెడ్పీటీసీ జ్యోతికిరణ్, ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

హన్వాడ, ఫిబ్రవరి 2 : పని కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశారు.

కార్యక్రమంలో సంఘం మహిళ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, నాయకులు నాగన్న, వెంకటయ్య, స్వాతి, మాజీ సర్పంచ్ రేవతి, ఏపీఎం హైమవతి పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

భూత్పూర్, ఫిబ్రవరి 2 : రైతులు పంటల సాగుపై జాగ్రత్తలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ భరత్‌భూషణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్నాసాగర్‌లో గిరయ్య రైతు పొలంలో వరి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

అర్థిక అక్షరాస్యతపై అవగాహన

జడ్చర్ల, ఫిబ్రవరి 2 : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నాబార్డ్ సౌజన్యంతో శుక్రవారం మండలంలోని గంగాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

బాధ్యతాయుతంగా ఉండాలి

బాలానగర్, ఫిబ్రవరి 2 : జాతీయ రహదారి, ప్రధాన చౌరస్తాల్లో అధికవేగం, రాంగ్ రూట్లో రావడంతో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి, చౌరస్తాను జిల్లా ట్రైనీ ఎస్పీ చిత్తరంజన్, ఏఎస్పీ రాములు, డీఎస్పీ మహేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల లో వారాంతపు సంత రోజు జరిగిన ప్రమాదంలో ఐదు మంది మృతిచెందడం బాధాకరమని, ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఎస్పీ వెంట జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్సై తిరుపాజీ, సర్పంచ్ శంకర్ ఉన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

జడ్చర్ల, ఫిబ్రవరి 2 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం జడ్చర్లలోని చంద్రాగార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. 20ఏండ్లుగా లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా నిరాటంకంగా కొనసాగుతున్న రక్తదాన శిబిరాన్ని ఈఏడాది మరింత భారీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేశారన్నారు. సీఎం కేసీఆర్ సర్కారులో జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. జన్మదినం సందర్భంగా మున్సిపాలిటీలోని ఎంబీ మెడికల్ నుంచి ఫ్లైఓవర్, అంబేద్కర్ చౌక్, నెహ్రూచౌక్‌ల మీదుగా చంద్రాగార్డెన్ వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందన్నారు. చంద్రాగార్డెన్‌లో వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

వేడుకలకు తరలిరావాలి..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 2 : జడ్చర్లలో శనివారం నిర్వహించనున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలకు అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

భూత్పూర్, ఫిబ్రవరి 2 : సీఎస్సీ(కామన్ సర్వీస్ సెంటర్ల)ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార సంఘాల సీఈవో లక్ష్మయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఎస్సీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఉమ్మడి వ్యాప్తంగా 78 సహకార సంఘాలకు గానూ 68సంఘాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. వీటి మూలంగా సహకార సంఘాలు ఆర్థికంగా కొంతవరకైనా అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ఆర్పీ అశోక్‌కుమార్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, డైరెక్టర్లు రాములు, యాదయ్య, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, పాల్గొన్నారు.

అన్వర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

హన్వాడ, ఫిబ్రవరి 2 : జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అన్వర్ సోదరుడు అబేద్‌హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ ఎం. శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం మృతుడి స్వగ్రామం హన్వాడలో అబేద్‌హుస్సేన్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ నరెందర్, సత్యం, శ్రీనివాసులు, జంబులయ్య, పెంటయ్య, అనంతరెడ్డి ఉన్నారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ, మాజీ మంత్రి

తాసీల్దార్‌తో రైతుల వాగ్వాదం

తాసీల్దార్‌తో వాగ్వాదానికి దిగిన రైతులు

ఏర్పాటు చేశారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే క్రషర్ ఎన్‌వోసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసే అధికార తన పరిధిలో లేదని తాసీల్దార్ చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. రైతుల అనుమతి లేకుండా పొలాల్లో క్రషర్ యజమాని అన్యాక్రాంతంగా కరెంటు స్తంభాలు పాతారని, వాటిని రైతులు శుక్రవారం తొలగించేందుకు వెళ్తే అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు జేసీబీ డ్రైవర్‌ను బెదిరించాడన్నారు. అధికారులు రైతుల పక్షాన నిలవకుండా నాయకులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపీకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ చిన్నయ్య, ఆంజనేయులు, రామకృష్ణగౌడ్, మల్లేశ్, జిలానీ, నర్సింహులు, స్వామి, సుదర్శన్, రత్నం, రాజు, నారాయణ ఉన్నారు.

ఉపాధిహామీ పథకం కూలీలకు వరం

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 2 : ఉపాధి హామీ పథకం కూలీలకు వరంలాంటిందని ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీపాద్ అన్నారు. జడ్చర్ల మండలం గంగాపూర్‌లో శుక్రవారం ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నర్సరీలో కూలీలతో కలిసి అధికారులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీపాద్ మాట్లాడుతూ 2005లో ఉపాధి హామీ పథకం చట్టాన్ని ప్రవేశపెట్టగా, 2006 ఫిబ్రవరి 2న రాష్ట్రంలో అమల్లోకి వచ్చిందన్నారు. ఉపాధిహామీ పథకంతో వలసల నివారణతోపాటు జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయన్నారు. పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, రైతువేదికలు, శ్మశానవాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసుకొని గ్రామాలను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాయన్నారు. ఈ సందర్భంగా వందరోజులు పని పూర్తి చేసిన కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ప్రత్యేకాధికారి జగదీశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏపీవో భాస్కర్, ఈసీ కృష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వేణు, సునీత, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 2 : ఉపాధి హామీ పనుల అవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ నర్సరీ వద్ద ఉపాధి కూలీలు, అధికారులు కేక్‌కట్ చేసి సంబురాలు జ